## డి. నాగేశ్వరరావు కామారెడ్డి డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరణ




కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే): అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి జిల్లా - జిల్లా ఎస్పీ సింధు శర్మ గురువారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం. కామారెడ్డి జిల్లాలో జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు, మోసపూరిత మాటల ద్వారా మరికొందరు వ్యాపారులు అమాయక ప్రజలను చూసి ఆర్థిక సహాయం చేస్తామని తెలుపుతూ వారి వద్ద నుండి ఇల్లు, ప్లాటు వ్యవసాయ భూముల దస్తావేజులను తీసుకొని అప్పులు ఇస్తున్నారు. తిరిగి డబ్బులు చెల్లించాలని అధిక వడ్డీ రేట్ల లెక్కలు చూపుతూ చెల్లించలేని పరిస్థితులను తీసుకువస్తూ వారి ఆస్తుల దస్తావేజులను జప్తు చేసుకోవడం జరుగుతున్న మాచారం తో వ్యాపారం చేస్తున్నారని. అని అనుమానం/ సమాచారం ఉన్న వ్యాపారులందరిపై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు చేయడం జరిగిందనారు. తనిఖీలలో పట్టుబడ్డ ఆధారాలను పరిగణలోకి తీసుకొని ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 13 కేసులు నమోదు చెశమన్నారు.వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక ఎంతోమంది బాధితులు కుటుంబ సమేతంగా ఆత్మహత్యలు చేసుకోవడం చెసుకుంటున్నరు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాలనే ఉద్దేశంతోనే కామారెడ్డి జిల్లా లొ పొలిస్ స్టేషన్ల పరిధిలో మోసపూరిత వ్యాపారులపై దాడులు చేశమని. చట్ట వ్యతిరేక చర్యలు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిహెచ్ సింధు శర్మ అక్రమార్కులను హెచ్చరించారు.

## జర్మంటెన్ హాస్పిటల్‌ను ప్రారంభిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాదులోని అత్తాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జర్మంటెన్ (Germanten) హాస్పిటల్ ను ప్రారంభించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందాలని మంత్రి ఆకాంక్షించారు. హైదరాబాద్ ను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. దేశ విదేశాల నుండి ఎంతోమంది మెరుగైన వైద్య , ఆరోగ్య సేవల కోసం రాష్ట్రానికీ వస్తున్నారన్నారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ కార్యక్రమంలో జర్మంటెన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మీర్ జావేద్ జార్ ఖాన్, CEO జల్రం ఆనంద్ బాబు, ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ Dr. మీర్ ఖలీద్ అలీ, COO హమ్మర్ నౌశీన్, CBO మహమ్మద్ ఒమర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు సూర్యప్రకాష్, కపిల్ రాజ్, రాజ్ కుమార్, ఎన్ సత్యనారాయణ వెంకట్రామిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ పార్టీ లోకసభ స్థానం రేస్‌లో జెట్టి కుసుమ కుమార్



ఢిల్లీ : ప్రస్తుతం తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ లో ఖమ్మం లోకసభ స్థానం హాట్ టాపిక్ గా మారటం తో పోటీ కూడా తీవ్రంగా ఉంది దానితో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గాంధీ కుటుంబానికి విధేయుడు అయిన జెట్టి కుసుమ కుమార్ పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇతని కుటుంబం నాటి మహాత్ముని నుండి నేటి రాహుల్ వరకు అటు పార్టీ తోను ఇటు కుటుంబం తోను నాలుగు తరాలు గా అనుబంధంగా ఉంటూ పార్టీ లో కీలక పదవులు అయిన NSUI, యూత్ కాంగ్రెస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరియు వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో ఏఐసీసీ ఎన్నికల పరిశీలకుడిగా పార్టీ ఆదేశించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించటంతో పార్టీ ఈసారి ఖమ్మం లోకసభ బరిలో కుసుమ కుమార్ ని పోటీలో ఉంచాలని భావిస్తున్నట్టు సమాచారం.

# పార్లమెంటు ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి తమ కర్తవ్యాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్



కామారెడ్డి బ్యూరో పిబ్రవరి22 (వాయిస్ టుడే) త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు నియమిస్తున్న వివిధ బృందాలు విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి తమ కర్తవ్యాలను సమర్ధవంతంగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఏం.సి.సి., ఎంసిఎంసి , సి-విజిల్, సువిధ, కంట్రోల్ రూమ్ కాల్ సెంటర్ సిబ్బంది,తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికలలో నియమించిన సిబంది విధులు సమర్థవంతగా నిర్వహించారని ప్రశంసిస్తూ, ఈ పార్లమెంటు ఎన్నికలలో మరింత అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి పొరపాట్లకు, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు తావివ్వకుండా అంకిత భావంతో (8) గంటల షిఫ్ట్ ప్రకారం పనిచేయాలని కోరారు. ముఖ్యంగా సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులంకు ఏతక్షణమే స్పందిస్తూ ఆ ప్రాంత ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలకు, పోలీసులకు, , ఎంసిసి నోడల్ అధికారికి సమాచారమందించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బు, మద్యం, కానుకల పంపిణి, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్న, వాహనాలు తిరుగుతున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే క్షేత్ర స్థాయి అధికారులకు సమాచారమందించి అప్రమత్తం చేస్తూ టి.వి. కూడా వాచ్ చేయాలని, తీసుకున్న చర్య,లపై ఆన్ లైన్ వివరాలు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కాల్ సెంటర్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రత్యేక రిజిస్టర్ నిర్వహిస్తూ ఏ అంశానికి ఫిర్యాదు చేస్తున్నారు,? సమాచారమడుగుతున్నారో విడివిడిగా రికార్డు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని, సి- విజల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ధారిత సమయంలో పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలన్నారు.. సీజ్ చేసిన డబ్బు, వస్తువులను ఇయస్ యం యస్ యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి ఉండాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి వచ్చిన 24, 48, 72 గంటలలో చేసే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తే ఎన్నికలలో దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని అన్నారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో ముందస్తు అనుమతులు లేకుండా వస్తున్న ప్రకటనలు, పెయిడ్ న్యూస్, కరపత్రాల ముద్రణ పై దృష్టిసారించాలన్నారు.. మీడియా అంశాలపై భారత ఎన్నికల కమీషన్ ప్రత్యేకంగా మార్గనిర్దేశాలను రూపొందిన్నాన్నారు. త్వరలో బృందాలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పర్యవేక్షకులు జ్యోతి,అనిల్ కుమార్, వివిధ బృందాల సిబంది పాల్గొన్నారు.




## రాజంపేట మండల పరిషత్‌లో గోల్మాల్...?

**మహాత్మా గాంధీ ఎన్.ఆర్.ఇ జి ఎస్ లో అవకతవకలు.. ?**

**మండలంలో సజావుగా ఆడిట్ నిర్వహిస్తే అనేక అక్రమాలు వెలుగులోకి...!**

**ఎంపీడీవో నిర్లక్ష్యం - సిబ్బంది గైర్హాజరు...!**

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 22 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని కార్యాలయంలో గోల్మాల్ తమాషా జరుగుతుంది. ఎన్ఆర్ఈజీఎస్ లో అవకతవకలు జరుగుతున్నాయని, విశ్వాసనీయ సమాచారంతో వాయిస్ టుడే ప్రతినిధి గురువారం మండల పరిషత్ కార్యాలయం కు కెళ్ళి ఎంపీడీవో ను ప్రశ్నించగా నేను వచ్చి కేవలం తొమ్మిది రోజులైందని నాకు ఏ సమాచారం పూర్తిగా అవగాహన లేదని, ఎన్ ఆర్ ఈజీఎస్ ఇంచార్జ్ ఏపీఓను పిలిపించి సమాధానం అడగడం. పాత్రికేయులు అక్కడే ఉండగా ఉపాధి హామీ ఎంబీలు ఎంపీడీవో సంతకాలు చేయకుండానే తీసుకెళ్లడం వాయిస్ టుడే కంట పడింది. రైతుబంధు రాణి వారి నివేదికను గ్రామాల్లోకి వెళ్లి ఏ ఈ ఓ లు ఇంటింట పరిశీలించి రైతులకు అవగాహన కల్పించాల్సింది పోయి రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఒకరిద్దరిని పంచాయతీ కార్యదర్శులు పిలిచి ఫోటో దిగి కలెక్టర్ పంపిస్తామని ఎంపీడీవో చెప్పడం అక్కడే విలేకరులను ఉన్నారన్న సోయి లేక పోవడం వింతగామారింది. నేను కేవలం మూడు నెలలు మాత్రమే ఇక్కడఉంటానని, పార్లమెంటు ఎన్నికల తర్వాత వెళ్తానని చెబుతూనే, ఇక్కడి వాతావరణం నాకు నచ్చలెదని,నాకు ఇష్టం లేదన్న రీతిలో ఎంపీడీవో వ్యవహారం నెలకొంది. ఇలాంటి అధికారులతో ప్రభుత్వానికి అప్రతిష్ట పాలు వస్తుంది. మండల వ్యవసాయ అధికారి ఎంపీడీవో కార్యానికి వచ్చి ఫోటో దిగి వెళ్లడం, రైతులను ఊత పదాలతో ఉచ్చరించడం తో రైతులంటే అంత అలుసుగా ఉందా అని పాత్రికేయులు ప్రశ్నించగా తడబడ్డారు. రాజంపేట మండలం కామారెడ్డి నియోజకవర్గం, ఎల్లారెడ్డి నియోజకవర్గం తో రాజంపేట మండలం ఏర్పడింది. ఏ కార్యక్రమం జరిగిన ఇద్దరు ఎమ్మెల్యేలు పర్యవేక్షణ ఉంటుంది. అలాంటి కీలక మండలాన్ని ఇక్కడ పనిచేయడం ఇష్టం లేని అధికారులు రైతులను ఏకవచనంతో మాట్లాడడం, పాత్రికేయులు వారిని ప్రశ్నించడం, ప్రభుత్వమే రైతులకు అన్ని రకాల సాయం చేస్తే మీరేంటి ఇలా ఏకవచంతో మాట్లాడుతున్నారని ప్రశ్నించడంతో ఎంపీడీవో తన కుర్చీ నుండి వెళ్లిపోయారు. ఎన్నారైఇజియస్ ఇన్చార్జ్ ఎపివో పొంతన లేని సమాధానాలు చెప్పడం, ఉపాధి కూలీల వివరాలు, జాబ్ కార్డు వివరాలు, పని దినాలు, కూలి చెల్లింపు, ఆడిట్ వివరాలు అడగడంతో మాకు మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదని అనడం. ఎంపీడీవో వంత పాడడం తొ వాయిస్ టుడే ప్రతినిధి జిల్లా స్థాయి అధికారుల నుండి పూర్తి సమాచారం తొ వస్తామని ఆ నివేదిక పై మండలంలో పలు రకాల పెన్షన్లు వివరాలతో పూర్తి సమాచారం ఇవ్వాలని వాయిస్ టుడే ప్రతినిది ప్రశ్నించగా సమాధానం దాటవెశారు...!



## కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి



హైదరాబాద్: కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్‌పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో లాస్య నందిత అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. నందిత మృతితో కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతేడాది ఫిబ్రవరిలో ఆమె తండ్రి, ఎమ్మెల్యే సాయన్న మృతి చెందారు. ఇటీవల నల్గొండ సభకు వెళ్లిన సమయంలోనూ నందిత కారుకు ప్రమాదం జరిగింది. అప్పుడు స్వల్ప గాయాలతోనే ఆమె బయటపడ్డారు.







## అక్రమ మార్గాలు, అధిక వడ్డీల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కేసులు నమోదు

### - జిల్లా ఎస్పీ సింధు శర్మ



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే) అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి జిల్లా - జిల్లా ఎస్పీ సింధు శర్మ గురువారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం. కామారెడ్డి జిల్లాలో జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు, మోసపూరిత మాటల ద్వారా మరికొందరు వ్యాపారులు అమాయక ప్రజలను చూసి ఆర్థిక సహాయం చేస్తామని తెలుపుతూ వారి వద్ద నుండి ఇల్లు, ప్లాటు వ్యవసాయ భూముల దస్తావేజులను తీసుకొని అప్పులు ఇస్తున్నారు. తిరిగి డబ్బులు చెల్లించాలని అధిక వడ్డీ రేట్ల లెక్కలు చూపుతూ చెల్లించలేని పరిస్థితులను తీసుకువస్తూ వారి ఆస్తుల దస్తావేజులను జప్తు చేసుకోవడం జరుగుతున్న మాచారం తో వ్యాపారం చేస్తున్నారని. అని అనుమానం/ సమాచారం ఉన్న వ్యాపారులందరిపై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు చేయడం జరిగిందనారు. తనిఖీలలో పట్టుబడ్డ ఆధారాలను పరిగణలోకి తీసుకొని ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 13 కేసులు నమోదు చెశమన్నారు.

వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక ఎంతోమంది బాధితులు కుటుంబ సమేతంగా ఆత్మహత్యలు చేసుకోవడం చెసుకుంటున్నరు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాలనే ఉద్దేశంతోనే కామారెడ్డి జిల్లా లొ పొలిస్ స్టేషన్ల పరిధిలో మోసపూరిత వ్యాపారులపై దాడులు చేశమని. చట్ట వ్యతిరేక చర్యలు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిహెచ్ సింధు శర్మ అక్రమార్కులను హెచ్చరించారు

